# పదండి ముందుకు

సదానంద్-శారద

"వీణా... వీణా..."

"......................"

"వీణా...."

"ఆఁ.... ఏవిటా హడావిడి!"

"వీణా...."

"ముందీ మంచి నీళ్లు తాగు-"

"హమ్మయ్య ..."

"నాకెంత ఆనందంగా వుందో తెల్సా వీణా!"

"తెలుస్తూనే ఉందోయ్ .. ఎందుకట?"

"ఇన్నాళ్ళకు నాకు ఆడపిల్లలమీద సదభిప్రాయం కలిగింది-"

"అయితే ఇంతకాలం దురభిప్రాయం ఉండేదా?"

"అంతే మరి!"

"నువ్వెంత మంచిదానివి వీణా! అంటూ నా కొంగు పట్టుకొని తిరిగేదంతా బూటకమన్నమాట!...

"అబ్బబ్బ! నీ గూర్చి కాదోయ్ నే చెబుతున్నది. ఆడపిల్లల గూర్చి-"

"నేను ఆడపిల్లను కానా?"

"అదికాదోయ్...."

"నీ కంటికి మగ పిల్లాడిలా కనిపిస్తున్నానా?"

"అదీ ఇదీకాక మరి నేనేవిటని నీ ఉద్దేశం? ...

"వీణా ప్లీజ్ ఇంకో గ్లాసు నీళ్లివ్వు చెబుతా...."

"నేనివ్వను తెచ్చుకో...."

"నీకిష్టం కాదా వీణా నీ చేత్తో నాకు నీళ్ళు తాగించడమంటే...."

"ఏం కాదు - ఆ మురికి చేతుల్తో గ్లాసు ముట్టుకుంటావని...."

"అదా .... నాకు తాగించడమంటే నీకెంతిష్టమోనని తెగమురిసిపోయా..."

"మురిసిపోతావు....మురిసిపోతావు—ఇకనుంచి అసలే తాగించను చూడు"

"అయితే గ్లాసు మురికైపోదూ?"

"ఏం కాదు — చేతులు శుభ్రంగా కడుక్కున్నాకే గ్లాసు ముట్టుకోనిచ్చేది-"

"ఇవ్వాళ నీ మూడ్ బాగులేదా వీణా?"

"ఏం నీ మూడ్ చెడగొట్టుకున్న అనుమానం వొచ్చిందా?...."

"అంతేమరి ... ఏదో చెప్పబోతే చెప్పనీయవేం!"

"ఊఁ ...చెప్పు-"

"కోఠీ చౌరాస్తా తేమా...."

"ఏమో నీకే తెలియాలి. అక్కణ్నుంచే వొస్తున్నావుగా-"

"అబ్బ! ఉంది వీణా...."

"ఉందా! మరింకేం?"

"చూడు వీణా నేనో ఇంట్రెస్టింగ్ వార్త మోసుకొచ్చాను. నీకసలే చెప్పను-"

"ఏవిటో ఆ ఇంట్రెస్టింగ్ వార్త? నీకా నాకా?"

"అందరికీ...."


"అయితే నాకు తెలుసు-"

"చెప్పు చూద్దాం-"

"ఆర్ టీసీ వాళ్ళు బస్సులు పెంచారు-"

"కాదు...."

"చార్జీలు తగ్గించారు-"


BUK

"కాదు...."

"సౌకర్యాలు పెంచారు...."

"ఉహూఁ...."

"రోడ్లమీదికి డ్రైనేజి నీళ్లు రాకుండా ఆపేశారు...."

"కాదోయ్...."

"మున్సిపాలిటీ వాళ్ళు చెత్తకుండీలు శుభ్రం చేశారు...."

"కానేకాదు...."

"ప్రైమరీ తరగతులకు పుస్తకాలు సులభంగా దొరుకుతున్నాయి...."

"నో...."

"సిటీబస్ డిపో ముందు వాసన రాకండా చేశారు-"

"కాదు...."

"చిక్కడపల్లి రోడ్డుమీది బండ్లను ప్రక్క సందుల్లోకి మళ్లించారు...."

"ఊహుఁ...."

"ఆఁ ... తెలిసింది హుసేన్ సాగర్ లోని గుర్రపుడెక్కల ఆకు తీసేశారు-"

"నో..."

"దోమల బారినుంచి మనల్ని రక్షించే చర్య ఏదైనా...."

"సారీ కాదోయ్-"

"వీధి లైట్లు పగటిపూట మలిగి రాత్రి పూట వెలిగే మార్పు...."

"కాదు...."

"అదికాదా! మరి...బజార్లో చక్కెర మూడు రూపాయలకు కిలో ఇస్తానన్నారా?"

"ఉహుఁ...."

"చింతపండు ధర తగ్గిందా...."

"కాదు-"

"వంటనూనె ధ పెరగటం ఆగిందా....

"ఉహుఁ.... ఉహూఁ...

"విద్యార్థులు కాపీ కొట్టమని శపథం చేశారా?"

"కాదోయ్...."

"లోకల్ ట్రెయిన్స్ టైం మెయింటేన్ చేస్తాయా?"

"కాదు –"

"పోనీ ఎవరైనా కట్నం తీసుకోనన్నారా?"

"నో...."

"నువ్వు ఏ వార్తా తేలేదా?"

"నో....ఆఁ....ఆఁ....తెచ్చాను-"

"మరి చెప్పు...."

"ఆరోజు మనం కోఠీ చౌరాస్తా దగ్గర....అదే చమన్ ముందు నిల్చున్నాం గుర్తుందా?"

"ఎస్...."

"అసభ్యంగా వున్న ఓ సినిమా వాల్ పోష్టర్ నిల్చుంది నడిబజార్లో...."

"ఎస్......"

"అప్పుడు నేనేమన్నాను?"

"ఇలాంటి పోష్టర్లు చూసి కుర్రాళ్ళు పరస్త్రీని తల్లి, చెల్లి అనుకోమంటే ఎలా అనుకుంటారు? అన్నావు-"

"అప్పుడు నువ్వేమన్నావ్?"

"ఇది మరీ బాగుంది. నేనేమన్నానో నీకేం? నా సెక్రెటరీవి కదటోయ్.... ఆ మాత్రం గుర్తుంచుకోకపోతే ఎలా?"

"నేన్నీకు సెక్రటరీనా?"

"పోనీ ప్రెసిడెంట్ వు... సరేనా?"

"రబ్బర్ స్టాంపుననా నీ ఉద్దేశం?"


"నువ్విలా వాదిస్తే నేననలేం చెప్పను..."

"వాదించనులే చెప్పు...."

"ఆరోజు నువ్వేమన్నావో గుర్తుందా?"

"ఏమన్నాను .... అంతవరకే ఆలోచిస్తున్నావ్–ఇంకా స్త్రీ ముందుకు ఆలోచించవోయ్... స్త్రీ విలాసవస్తువని జనానికి నూరిపోయడానికే కదా ఈ దుర్మార్గులు నడుంకట్టింది అన్నాను-"

"ఓ రౌడీ వెధవ పోష్టర్‌ను చూస్తూ బూతు వ్యాఖ్యానాలు మొదలెట్టాడు .... ఆ పోష్టర్ ముందు నిల్చున్న అమ్మాయిలు సిగ్గుతో తలలు వంచుకొని అక్కణ్నుంచి వెళ్ళిపోయారు-అదిగో ఆ సిగ్గును చూస్తేనే నాకు మంట. వాడు బూతులు మాట్లా




ద్దుంటే పెళ్లి పీటలమీద కూర్చున్నట్లు సిగ్గుపడతారేం ఈ అమ్మాయిలు! కాలి చెప్పు ఊడదీయక ..... .. అన్నాను. గుర్తుందా?"

"ఉంది-నీ ఉపన్యాసాలు గుర్తుపెట్టుకోడానికే కదా నేను పుట్టింది-"

"అదేంటి వీణా అలాగంటావ్"

"మరి....అలా ఉపన్యాసాలిచ్చే బదులు ఆ రౌడీ వెధవ గల్లా పట్టుకొని నాలుగు అంటించ కూడదూ! నువ్వు హాస్పిటల్‌లో అడ్మిట్ అయినా నేను గర్వించేదాన్ని...."

"ఎందుకు?"

"హీరో మరదల్ని అయినందుకు. ఊఁ ...ఆ తరువాత?"

"నేనేం కథ చెప్పటంలా.... "

"ఆ కళ అందరికీ అబ్బుతుందేవిఁటి.... ఇంతకూ ఇవ్వాళ కోఠీ చౌరాస్తాలో జరిగిందేవిఁటో?"

"ఓ ఆడపిల్లల గుంపు ఏం చేసిందో తెలుసా?...."

"మా ప్రత్యేక విలేఖరికి తెలుసు-"

"నన్నేకదా నువ్వనేది!...."

"అబద్ధం ఆడితే మనల్ని మనం మోసం చేసుకున్నట్టు కదూ........"

"అవును..."

"గుడ్. ప్రొసీడ్...."

"ఓ పాప వస్తేగాని నీ అల్లరి తగ్గేట్టు లేదోయ్...."

"దానికెన్ని గుండెలు అప్పుడే మన మధ్య దూరటానికి...."

"ఇంతకూ నేను చెప్పేది విననంటావ్"

"ఛాఛా అలా ఎప్పుడూ అన్లేదు-"

"సినిమా బేనర్ల ముందు ఆడపిల్లలెందుకు నిల్చుంటారు...."

"ఆర్‌టీసీ వాళ్ళకు అనవసరంగా ఖర్చు ఎందుకని బస్ కోసం వెయిట్ చేస్తూ నీడ కోసం...."

"అయితే ఈరోజు నిల్చోలేదు-"

"అదేంటి పాపం! ఎండలో నిల్చు

## నియంత్రుతువు

జ్వలించే మనసు
మంచులాంటి నిశ్శబ్దంలో
చిక్కుకొని
కొంకర్లు పోతోంది
వస్త్రాపహరణం చేసిన
ఋతువు
వినోదంగా చూస్తూనే ఉంది.

సైబ

న్నారా?"

"మూసి వున్న పాన్ కొట్టు ముందు నిల్చున్నారు-

దారినపోయే కుర్రాళ్ళు అసభ్యకరంగా నున్న ఆ పోష్టర్ వంక చూడటం వెకిలి నవ్వులు, వ్యాఖ్యానాలు .... వగైరాలన్నీ కొట్టు ముందు నిల్చున్న అమ్మాయిలు చూస్తున్నారు ..."

"వాళ్ళను చూస్తూ నువ్వు నిల్చున్నావ్"

"మధ్యలో మాట్లాడకు.... చూసి చూసి ఆ అమ్మాయిల ఒళ్లు మండినట్టుంది ఓ సైకిలు కుర్రాడు ఏదో అంటే వాడి గల్లా పట్టి రోడ్డుమీద పడేశారు-"

"స్పీడ్‌గా సైకిల్ తొక్కుతున్న కుర్రాణ్ణి ఎలా పట్టుకున్నారోయ్?"

"స్పీడ్‌గా ఎందుకు తొక్కుతున్నాడు అక్కడ స్పీడ్ బ్రేకర్ ఉందిగా...."

"కోఠీ చౌరస్తాలో స్పీడ్ బ్రేకరా!"

"అదేనోయ్ ఆ పోష్టర్ ...."

"అవునూ.... స్పీడ్ బ్రేకర్స్‌గా ఇలాంటి పోష్టర్స్ వాడుతున్నారేమో!...."

"అదేం కాదులే....అమ్మాయిలు రోడ్డు మీద నిలబడికూడా కలలు కంటుంటారు అన్నాను గుర్తుందా.... ఆ అభిప్రాయాన్ని ఈ రోజునుంచి మార్చుకుంటున్నాను-"

"వెరిగుడ్... నువ్వింకా చాలా మారాలోయ్ ..."

కొట్టుముందు నిల్చున్న అమ్మాయిల్లోంచి ఓ పొడుగాటి రెండు జడల అమ్మాయి ఏంచేసిందో తెలుసా ?...."

"అమ్మాయిల జడలు లెక్కబెడ్తావా! ఆఁయ్..."

"లెక్కబెట్ట నవసరంలేదు-చూడగానే తెలిసిపోతాయి"

ఇంతకూ అమ్మాయి పొడుగా? జడలా?"

"అమ్మాయీ పొడుగు, జడలూ పొడుగు. ఆ పొడుగు జడల అమ్మాయి సైకిలు కుర్రాణ్ణి కిందికి తోసి కాలి చెప్పు తీయబోయి రాకపోతే పక్కనున్న అమ్మాయి చెప్పు తీసుకొని మొహం శుద్ధి చేసింది-"

"మంచిపని చేసింది-"

"ఆగు-అప్పుడే చప్పట్లు కొట్టక-ఆ తరువాత మిగతా అమ్మాయిలంతా కలిసి ఆ రౌడీ వెధవని పోలీస్‌కి అప్పజెప్పి వీరావేశంతో పోష్టర్లన్నీ చింపేశారు—"

"కాని....సమస్య అంతటితో తీరదే.... సిటీనిండా.... ఎన్నెన్ని పోష్టర్లని... అసలు పోష్టర్లు చింపితే సినిమా రీళ్ళు తగలబెడితే సమస్య పరిష్కారం కాదు... స్త్రీని ఒక విలాసవస్తువుగా చూసే దుశ్శాసనుల మెదడు చింపేసి కొత్త మెదడు అతికించాలి..."

"అందుకు మీ స్త్రీలంతా వెంటనే నడుంకట్టాలి...."

"ఏం నువ్వు వంటచేస్తూ ఇంట్లో కూర్చుంటావా? అన్యాయాన్ని, అవినీతిని, దౌర్జన్యాన్ని ఎదిరించడానికి ఆడా, మగ తేడా లేదోయ్! ... పద ముందుకు—" ✱